# డ్రైనేజీల పునర్వ్యవస్థీకరణపై కదలిన యంత్రాంగం

-ముఖ్య కూడళ్లు-రహదారుల్లోని ప్రధాన డ్రైనేజి కాలువల నిర్మాణాలపై అధ్యయనం -ప్రతిపాదనలు,నిధుల సాధన వేగవంతం చేసి, పనులు ప్రారంభానికి చర్యలు



వార్త ప్రభావం

ప్రధాన వీధుల్లో మురికినీటి కాలువలను పరిశీలిస్తున్న దృశ్యం



నిర్మాణం కాని డ్రైనేజిలను పరిశీలిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన డ్రైనేజీ కాలువను అక్రమించుకుని అక్రమ కట్టాడాలను స్థానిక మున్సిపాలిటీ అధికారులు తొలగించిన సందర్భంలో "ఎన్నాళ్లకెన్నాళ్లకు ప్రధాన డ్రైనేజీ కాలువ అ క్రమ కట్టడాలపై స్పందించిన మున్సిపల్ అధికారులు" శీర్షిక ప్రచురితమైన వార్త కథనానికి తెలుగుదేశం నాయకులు స్పందించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనలతో అర్ అండ్ బి, అర్అడబ్ల్యుఎస్, మున్సిపాలిటీ,విద్యుత్ శాఖ,రెవెన్యూశాఖ సర్వేయర్లు,పబ్లిక్‌హెల్త్ శాఖ అధికారులతో కలసి టిడిపి నాయకులు అవినాష్, మాజీ మున్సిపల్ చైర్మన్లు వై.పి.రమేష్, అబ్దుల్ రెహమాన్,కౌన్సిలర్లులతో కలసి పట్టణంలోని ప్రధాన కూడలి టీ సర్కిల్ నుండి గాంధీ చౌక్,శ్రీ వెంకటేశ్వర సినియా థియేటర్, కొల్లాపురమ్మ గుడి, బోయవీధి, వాల్మీకి సర్కిల్, తదితర ప్రాంతాలలో ప్రస్తుతమున్న డ్రైనేజీలు, డ్రైనేజీలు లేక రోడ్డుపైకి, వీధుల్లో ప్రవహిస్తున్న మురికినీటి ప్రవాహాలను పరిశీలించారు. అస్తవ్యస్థ డ్రైనేజీల కారణంగా కళ్యాణదుర్గం పట్టణం "కంపు"దుర్గంగా మారి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేసారు. కొన్ని వీధుల్లో డ్రైనేజీలు లోతుగా మరికొన్ని వీధుల్లో తక్కువ లోతులో నిర్మించిన మురికికాలువల వల్ల మురికినీరు ముందుకు వెళ్లలేక కొన్ని చోట్ల రోడ్డుపైకి వస్తున్న వైనాలను వారు పరిశీలించారు.దీంతో వాహన ఛోదకులు, పాదచారులు పడుతున్న ఇబ్బందులను వారు గమనించారు.కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో మురికినీరు ప్రవాహాలకు శాశ్విత పరిష్కారంగా తొలివిడతలో ప్రధాన కాలువలు నిర్మించి రహదారులను పరిశుభ్రంగా ఉంచాలని నిర్ణయించారు. రెండో విడతలో వీధుల్లోని పరిస్థితులను అధ్యయనం చేసి, గ్రామ పురవీధులన్నీ కూడా ముఖ్య డ్రైనేజీ కాలువలకు అనుసంధానం చేసి, పట్టణంతో మురికికి శాశ్విత పరిష్కారంగా డ్రైనేజీలు నిర్మించాలనేది ప్రణాళికగా అమలు చేయాలని అభిప్రాయపడుతున్నట్లుగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రహదారుల పరిశీలన అనంతరం టిడిపి ప్రజా వేదిక వద్ద ఎమ్మెల్యే కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో ఎస్టిమేట్లు తయారీ, నిర్మాణాలకు అయ్యే వ్యయం, అర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ శాఖల ద్వారా అందుబాటులోకి వచ్చే నిదులపై సమీక్షించారు. అభివృద్ధికి మారుపేరుగా ఉన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ముందడుగు చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ రూపొంచారు.ఈ పరిణామం పట్టణంలో ప్రజలు అసక్తిగా చర్చికుంటున్నారు.కళ్యాణదుర్గం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే అలోచనా సామర్థ్యం, అనుభవంలో ప్రఖ్యాతగాంచిన కాంట్రాక్టరుగా ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఉందన్న నమ్మకాన్ని ప్రజలు వ్యక్తం చేయడం విశేషం.కళ్యాణదుర్గం అభివృద్ధిపై తొలిఅడుగు ఎపుడు ప్రారంభం అవుతుందనేది వేచి చూడాల్సి ఉంది.

## డిఎస్సీ శిక్షణలో నిపుణులతో నేడు కోచింగ్



కోచింగ్‌కు హాజరైన అభ్యర్థులు (ఇన్‌సెట్లో) శిక్షణను ఇస్తున్న అధ్యాపకులు

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం మార్కెట్ యార్డులో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా డిఎస్సీ శిక్షణ కేంద్రంలో డిఎస్సీ శిక్షణతో అపార అనుభవం కలిగిన సైకాలజీ లెజెండరీ, ఈనాడు కాలమిస్ట్‌గా 18 సంవత్సరాలు పని చేసి అనుభవం కలిగిన సైకాలజీ, విద్యాదృక్పథాలు సబ్జెక్టులలో మంచి న ఇపుణులు, అలాగే మానసిక నిపుణుడు కూడా అయిన తిరుపతికి చెందిన గోడపాటి హరిబాబు, అనేక వేల మందిని ఉద్యోగులుగా తయారు చేసిన విద్యాసంస్థ, తేజ కోచింగ్ సెంటర్ అధినేత, మేతమేటిక్స్ మాంత్రికుడు తేజేశ్వర్‌రెడ్డి మంగళవారం కళ్యాణదుర్గం ఉచిత మెగా డిఎస్సీ కేంద్రంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. డిఎస్సీ శిక్షణార్థులు తమను ఉద్యోగులుగా చూడాలన్న తలంపుతో మాకోసం రాష్ట్రంలో పేరుగాంచిన శిక్షకులను మన కళ్యాణదుర్గం కోచింగ్ కేంద్రానికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు.

## వినాయక ఉత్సవాల జాగ్రత్తలపై సమావేశం

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



సమావేశంలో సూచనలు, సలహాలు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తాశీల్దారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, సిఐ, ఎస్‌హెచ్ఓలకు డా.రాణి సుస్మిత, కళ్యాణదుర్గం ఎస్‌డిపిఓ వినాయక చవితి సందర్భంగా జరుగు ఉత్సవాలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై కోఆర్డినేషన్ సమావేశం ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి కళ్యాణదుర్గం, ఎస్‌డిపిఓ, కళ్యాణదుర్గం పర్యావరణ సన్నిహిత గణపతి ప్రతిమలను ఉపయోగించవలసిందిగా పోస్టర్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ విషయమై ఆర్‌డిఓ,ఎస్‌డిపి మాట్లాడుతూ.. అధికారులకు, గణపతి మండప నిర్వాహకులు సూచనలను తప్పక పాటించవలసిందిగా ఆదేశించాయన్నారు.

## అశా కార్యకర్తలతో సమావేశం



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 03 ప్రభాతవార్త,**

మండల కేంద్రంలోని ప్రాథమిక అరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ రాజేషకుమార్ మండలంలోని అన్ని గ్రామాల అశావర్కర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్‌వ్యాధులు ప్రబలకుండా చూడాలని అన్నారు.ప్రతి ఒక్కరూ గర్భవతులలో ఐరన్‌లోపం లేకుండా గర్భవతులకు ఐరన్‌మాత్రలు అందించాలని అన్నారు ప్రతి ఒక్కరూ డీవార్మింగ్ మెబలైజ్ కార్యక్రమం చేపట్టాలని ప్రజలతో కమ్యూనికేషన్ కలిగి ప్రజల అరోగ్యంపట్ల ఎప్పటికప్పుడు పర్యావేక్షించాలని అన్నారు.

## విందులో పాల్గోన్న ధర్మతేజ తెలుగుదేశం నాయకులు

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 03 ప్రభాతవార్త,**

మండంలోని పడమటి కోడిపల్లి,భైరసముద్రం గ్రామాలలో మారెమ్మజాతర జరుగుతున్న సందర్భంగా తెలుగుదేశం నాయకుల అహ్వానం మేరకు గ్రామాలలో విందు కార్యక్రమానికి కళ్యాణదుర్గం ఎంయల్ఎ అమిలినేని సురేంద్రబాబు అల్లుడు ధర్మతేజ విందులో పాల్గోని తెలుగుదేశం కార్యకర్తలు,నాయకులతో కలిసి విందులో పాల్గోన్నారు.మండంలోని పాలవెంకటాపురం గ్రామాలో మార్ నవమి సందర్భంగా మండల కన్వినర్ శ్రీరాములు అహ్వానం మేరకు కన్వినర్ ఇంట్లో విందు కార్యక్రమంలో పాల్గోన్నారు.

## ఘనంగా దుగ్గిలమ్మ జాతర మహోత్సవం

- వేపచీరలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు....
- కిటకిటలాడిన దుగ్గిలమ్మ ఆలయం...
- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలవ కుటుంబం....



అమ్మవారి దర్శనానికి కుటుంబ సమేతంగా వస్తున్న ఎమ్మెల్యే...

**రాయదుర్గం, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:**

పట్టణంలోని మధుట్యాకీస్ వద్ద అతి పురాతన దేవాలయమైన దుగ్గిలమ్మ ఆలయంలో అమ్మవారి జాతర మహోత్సవాన్ని భక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మంగళవారం తెల్లవారుజామున రెండు గంటల నుండే సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, ఆకుపూజ, నైవేద్య పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని వేపచీరలు పట్టుకొని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి వారు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలోని కోటలో వెలసిన మారెమ్మ దేవాలయంలో మారెమ్మను ఆలయ కమిటి సభ్యులు గంగపూజలకు తరలించారు. ఆలయం నుండి మేళతాలాలు, తప్పెట్లు, ఊరాల మోతతో వెంకటేశ్వరస్వామి రోడ్డు నుండి కోట ముఖద్వారం మీదుగా బిటిపి రోడ్డులో ఉన్న పొలి వరకు అమ్మవారిని గంగపూజకు తరలించారు. నేడు సాయంకాలం 4గంటలకు కోటలో మారెమ్మ దేవాలయంలో షిడిమహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## అన్నదమ్ముల వలే గణేష్ ఉత్సవాలను జరుపుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

**కణేకల్లు, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:**

కణేకల్లు మండల వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా అన్నదమ్ముల వలె నిర్వహించుకోవాలని హిందూ, ముస్లిం సభ్యులకు సీఐ వెంకటరమణ సూచించారు. రాయదుర్గం సర్కిల్, కణేకల్లు మండల పరిధిలో రానున్న వినాయక చవితి పండుగ మరియు కణేష్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకులతో మరియు ఇతర మత పెద్దలతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ మరియు ఎస్సై నాగమధులు కణేకల్లు పోలీస్ స్టేషన్‌లో శాంతిభద్రతల దృష్ట్యా పీస్ కమిటి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటమరణ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు నిలుపడానికి తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలన్నారు. విగ్రహాలు నిలుపడానికి వివాదాస్పద స్థలాలు, ట్రాఫిక్ అంతరాయం కలిగించు విధముగా ఉండే స్థలాలను ఎంచుకోరాదని, వినాయక విగ్రహాలకు నిర్వాహకులే తగిన భద్రత కల్పించుకొనాలన్నారు. ఎప్పటికప్పుడు పోలీసులు ఇచ్చే ఆదేశాలను తప్పక పాటించి వినాయక చవితి పండుగ ఉత్సవాలను ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిందిగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**కణేకల్లు, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు పురస్కరించుకొని బొమ్మనహాళ్ మండలంలోని ఉంతకల్లు జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జనసేన నాయకులు సికిందర్‌బాషా, ఖాధర్‌బాషా ఆధ్వర్యంలో పరీక్ష మొత్తలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ మంగళావరం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా ఉంతకల్లు టిడిపి యువ నాయకుడు మురళి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్, అబ్దుల్‌సాబ్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



పరీక్షా సమాగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరిగేలా చూడాలి

- ఆర్డీఒ శ్రీనివాసులురెడ్డి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఒ శ్రీనివాసులురెడ్డి

**గుంతకల్లు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ఆర్డీఒ శ్రీనివాసులురెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆర్డీఒ కార్యాలయంలో డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను వాడి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. రాత్రి సమయాల్లో లౌడ్ స్పీకర్ల వినియోగం తగ్గేలా చూడాలన్నారు. విగ్రహాల అనుమతి కోసం గణేష్ ఉత్సవ్ డాట్ నెట్ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాత్రి 10 నుండి ఉదయం 6 గంటలకు లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధమన్నారు. అలాగే మండల పరిధిలో సమీక్షా సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వినాయకుని విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రాంతాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి, డివిజన్ పరిధిలోని 8 మంది తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, విద్యుత్, ఆర్అండ్‌బి, హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్, హంద్రీనీవా ఇంజనీర్లు, సిఐలు, ఎస్ఐలు, అగ్నిమాపక, దేవాదాయశాఖ, ఆరోగ్యశాఖ, గణేష్ ఉత్సవ కమిటీ వారు పాల్గొన్నారు.

## కమీషనర్‌ను కలిసిన ఆర్‌పిలు



కమీషనర్‌ను ఆర్‌పిలు కలిసిన దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన జబ్బార్‌మియాను మంగళవారం మెప్మా రీసోర్స్‌పర్సన్లు కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనను ఘనంగా సత్కరించారు. కమీషనర్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో పాటు ప్రభుత్వం అందించే పథకాలు వారి దరిచేర్చేందుకు కృషి చేయాలని ఆయన ఆర్‌పిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని రీసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.

## మట్టి వినాయకున్ని పూజించాలి



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు ప్రజలు ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయకున్ని వినియోగించుకోవాలని కమీషనర్ జబ్బార్‌మియా పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయకున్ని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం అన్న అంశంపై పోస్టర్లను విడుదల చేశారు. వినాయచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రసాయనాలు, ప్లాస్టర్‌ఆఫ్ ప్యారీస్ విగ్రహం కాకుండా మట్టి విగ్రహన్ని వినియోగించుకోవాలని సూచించారు. తద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల ఇన్‌చార్జ్ ఇమాంహుసేన్, ఆర్ఐ షెక్షావలి, బిల్ కలెక్టర్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్, డిపిఓ నరేష్ పాల్గొన్నారు.

## దూర ప్రాంతాలకు వెళ్లి ఫింఛన్లు అందజేత


**గుత్తి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



లబ్దిదారులకు ఫింఛన్లు అందచేస్తున్న దృశ్యం

సామాజిక భద్రత పెన్షన్ల కార్యక్రమం మంగళవారం ముగుస్తున్న నేపథ్యంలో అందుబాటులోని లబ్దిదారులకు సచివాలయం సిబ్బంది తమ సొంత ఖర్చుతో వెళ్లి వారికి పెన్షన్ అందచేశారు. అనారోగ్యంగా వుండి బెంగుళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లుకు అడ్మిన్ సెక్రటరీ రమేష్ ఫించన్ అందచేశారు. జమ్మలమడుగులో వున్న నాగలక్ష్మమ్మకు ఎడ్యుకేషనల్ సెక్రటరీ అరుణ్‌కుమార్ పెన్షన్ మొత్తాన్ని అందచేశారు. అదేవిధంగా బళ్లారిలో వున్న అలివేలమ్మకు విఆర్ఓ రంగయ్య పెన్షన్ అందచేశారు. మానవతాదృక్పథంతో సిబ్బంది చేసిన సేవలను కమీషనర్ జబ్బార్‌మియా అభినందించారు.

## గేట్స్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ఎంపిక



విద్యార్థులు ప్రతిభను ప్రదర్శిస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

నేడు మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యాకథాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థుల ప్రతిభా పాటవాలను ఎంపిక చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా అగ్రికల్చర్, స్మార్ట్ వెహికల్స్, పునరుత్పాదక శక్తి, క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీ, తదితర అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను గుర్తించి 20 టీములను స్మార్ట్ ఇండియా కార్యక్రమానికి ఎంపిక చేశారు. ఈ నెల 12లోగా తమ నివేదికలను సమర్పించాల్సి వుంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌డి కో ఆర్డినేటర్ డాక్టర్ కయ్యూమ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఎఒ ఇంతియాజ్‌బాష, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను సంబంధిత వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామన్నారు.

## సాగు చేసిన ప్రతిపంటను తప్పక ఈ-పంటలో నమోదు చేసుకోండి

-డ్రిప్, స్ప్రింక్లర్ల రిజిస్ట్రేషన్ స్పెషల్ డ్రైవ్‌లో ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్‌ఖాన్



లత్తవరం తండాలో ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్‌ఖాన్ సమక్షంలో డ్రిప్, స్ప్రింక్లర్ల కోసం రైతులను పేర్లను రిజిస్ట్రేషన్ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

రైతులు తాము సాగు చేసిన పంటలను తప్పని సరిగా ఈ-పంటలో తప్పక నమోదు చేసుకోవాలని ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఫిరోజ్‌ఖాన్ అన్నారు. మండల పరిధిలోని లత్తవరం తండా గ్రామంలో మంగళవారం ఆయన జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీ ఎఫ్‌సీఓ శ్రీధర్, అతరైజ్డ్ డీలర్ జి.రామసుబ్బయ్యతో కలిసి గ్రామంలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల రిజిస్ట్రేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 16 మంది రైతులతో డ్రిప్, స్ప్రింక్లర్ల కోసం రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఏడీపీ ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ డ్రిప్‌పై 1 నుండి 5 ఎకరాల భూములకు 90శాతం, 5 నుండి 10 ఎకరాల భూములకు 70శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. స్ప్రింక్లర్లపై 1 నుండి 5 ఎకరాలకు 55శాతం, 5 నుండి 12.5 ఎకరాలకు 45శాతం రాయితీ వర్తిస్తుందని వివరించారు. ఈ ఏడాది అనంతపురం జిల్లాకు 37,500 హెక్టార్లలో డ్రిప్, స్ప్రింక్లర్లను లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని 27 డ్రిప్ కంపెనీలు ఇందుకోసం పనిచేస్తున్నాయన్నారు. ఇప్పటివరకు 29,305 మంది రైతులు 42,098 హెక్టార్లకు డ్రిప్, స్ప్రింక్లర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ-పంట నమోదును వేగవంతం చేయాలని ఆర్ఎస్‌కే సిబ్బందిని ఆదేశించడం జరిగిందని ఆర్ఎస్‌కే సిబ్బంది రైతు పొలంలోవున్న డ్రిప్, స్ప్రింక్లర్లను తప్పనిసరిగా ఈ-పంటలో అప్‌లోడ్ చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుంకమ్మ, రైతులు వెంకటేష్‌నాయక్, దేసేనాయక్, నారాయణస్వామి, శంకర్, సుంకే నాయక్, శ్రీరాములు, కమలమ్మ, శంకర్‌నాయక్, వెంకటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కలలు కనండి..వాటిని సాకారం చేసుకోండి

- కెవి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న పూర్వ విద్యార్థి పట్టా ఖాజాపీరా


**ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

దివంగత మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె.అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలు కనండి..వాటిని సాకారం చేసుకోండన్న మాటలను గుర్తు పెట్టుకొని లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని పూర్వ పూర్వ విద్యార్థులు పట్టా ఖాజాపీరా, నాగన్న, హనుమన్న, గోవిందు తదితరులు పిలుపునిచ్చారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని కెవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ఎల్‌సీను 1956-59 మధ్య చదివిన పూర్వ విద్యార్థులు ఈనెల 1వ తేదీన దివంగత మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె.అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ చేసిన సందర్భంగా మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అబ్దుల్ కలాం గూర్చి అవగాహన కల్పించి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మల్లికార్జున, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 9 నెలల జీతం బకాయిలు, 25 నెలల ఈపీఎఫ్ ఖాతాలకు జమ చేయండి

-జిల్లా కలెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈకు విన్నవించిన సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

తమకు బకాయిపడిన 9 నెలల జీతాలు చెల్లించి, మా జీతాల నుండి 25 నెలల ఈపీఎఫ్ కింద రికవరీ చేసిన మొత్తాన్ని మా ఖాతాలకు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉరవకొండ బహుళార్ధక సాదక రక్షిత నీటి సరఫరా పథకం కార్మికులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషాకు విన్నవించారు. జిల్లా కేంద్రం అనంతపురంలో కలెక్టర్, ఎస్ఈలను కలిసిన కార్మికులు ఈ మేరకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ స్కీమ్‌లో తాము గత 24 సంవత్సరాల నుండి 24 మంది పనిచేస్తున్నామన్నారు. తమకు ఇప్పటివరకు నెలనెలా జీతాలు మాత్రం అందడంలేదన్నారు. ఈఎస్ఐ ప్రమాధ బీమా కట్టలేదని, స్కీమ్ కాంట్రాక్టర్ జె.బి.ఆర్ జనార్ధనరెడ్డికు, సబ్ కాంట్రాక్టర్ కె.మహానందరెడ్డికు బిల్లులు చెల్లించినప్పటికీ వారు తమకు మాత్రం జమ చేయలేదని వాపోయారు. ఇంటి బాడుగలలకు, కరెంటు బిల్లులు, పిల్లల చదువులకు, నీళ్ల విడిచేందుకు వెళ్లేందుకు రవాణా ఖర్చులు, కుటుంబ పోషణకు కష్టంగా మారిందన్నారు. తమకు షెడ్యూల్స్‌లో ఉన్న రేటు ప్రకారం ప్రతినెలా 1వ తేదీన జీతం, ఈపీఎఫ్ కట్టేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కె.శ్రీనివాసులు, కె.మల్లికార్జున, జి.రామాంజినేయులు, వై.సాదిక్‌వలి, టి.కొల్లప్ప, బి.తిప్పయ్య, వై.లక్ష్మినారాయణ, డి.వన్నూరుస్వామి, బి.యర్రలింగప్ప, ఆర్.రమేష్‌బాబు, జె.ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి

కరపత్రాలు విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

ఈనెల 19, 20 తేదీల్లో కళ్యాణదుర్గంలో జరిగే ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యుడు చందు, మండల అధ్యక్షుడు హారున్ రషీద్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో వారు విద్యార్థులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, బ్రిటీష్ పరాయి వసలవాదులను తరిమికొట్టాలని వీరోచిత పోరాటంచేసి దేశానికి అంకితమిచ్చిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుగుదేవ్ ఆశయాల సాధన కోసం ఏఐఎస్ఎఫ్ ఏర్పడిందన్నారు. దేశ బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని గత కొన్ని దశాబ్దాలుగా పోరాడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని వాపోయారు. తక్షణమే కేంద్ర బడ్జెట్‌లో 10శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విభజన హామీల్లో భాగంగా అనంతపురం జిల్లాలోని సెంట్రల్ యూనివర్సిటీ, కడప ఉక్కు పరిశ్రమ, పెట్రోలియం యూనివర్సిటీలకు నిధులు కేటాయించాలన్నారు. తాము అధికారంలోకి వస్తే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన నరేంద్ర మోదీ హామీలను నిలబెట్టుకోలేదన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందన్నారు. జిల్లా నిర్మాణ మహాసభలకు విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# చీటింగ్ కేసులో ముద్దాయి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ శ్రీలత

కదిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ప్రజలకు తక్కువ మొత్తం ఇస్తే అధిక లాభం ఇస్తామంటూ మోసం చేస్తున్న బెస్త నాగరాజును అరెస్టు చేసినట్లు కదిరి డిఎస్పీ శ్రీలత, రూరల్ సిఐ నరేంద్రలు తెలిపారు. మంగళవారం కదిరి రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ శ్రీలత మాట్లాడుతూ.. బెస్త నాగరాజు నల్ల చెరువు మండలంలో కొద్ది నెలల కిందట వచ్చి అక్కడి ప్రజలతో పరిచయాలు ఏర్పర్చుకుని తనకు చెక్కెర, సిగరెట్ కంపెనీల డీలర్ షిప్‌లు ఉన్నాయని తనకు పెట్టుబడికి ఆర్థికంగా సహకరిస్తే అందులో వచ్చే లాభాలతో తమకు అధిక మొత్తం చెల్లిస్తామని మోసగించి నల్లచెరువు మండలంలో సుమారు 2కోట్లకుపైగా 19 మంది బాధితుల నుంచి వసూలు చేసుకుని పరారయ్యాడన్నారు. నీలకంఠ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెస్త నాగరాజుపై విచారించి ఈ దినం అరెస్టు చేశామన్నారు. బెస్త నాగరాజు నుంచి రోల్డ్ గోల్డ్ చేతి కడియం, పూరిమెడ చైన్, నాలుగు ఉంగరాలు, రూ.460 రూపాయలు, రెండు రిజిస్ట్రార్లు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఇతనిపై ఇప్పటికే 24 చీటింగ్ కేసులు వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైనట్లు డిఎస్పీ తెలిపారు. కొత్త వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని సబ్ డివిజన్ ప్రజలకు ఆమె తెలిపారు. సమావేశంలో పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డి, నల్లచెరువు ఎస్ఐ కెఎం.లింగన్న, సిబ్బంది పాల్గొన్నారు.

**నిర్వాహకులు నిబంధనలను కచ్చితంగా పాటించాలి : డిఎస్పీ** గణపతి మండప నిర్వాహకులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని కదిరి డిఎస్పీ శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం పట్టణ సిఐ రూరల్ సిఐతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవ కమిటీలు పోలీసుల అనుమతి తీసుకోవాలని అదే విధంగా మండపాల నిర్వాహకులు నిబంధనలు, సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. డిఎస్పీతోపాటు సిఐలు నారాయణరెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ ప్రజా వేధిక నిర్వహిస్తున్న అధికారులు



సామాజిక తనిఖీ ప్రజావేధికకు హాజరైన అధికారులు



ఉపాధి పనులపై అవినీతి జరిగిందని పిడికి వినతీపత్రం అందజేస్తున్న గ్రామ ప్రజలు

నల్లచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మంగళ వారం 2023-24 సంవత్సరంకు సంబంధించిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేధికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిడి విజయ్‌ప్రసాద్, క్లస్టర్ ఏపిడి రమేష్, ఆర్‌బ్ల్యూఎస్ శివారెడ్డి, ఎంపిడిఓ శకుంతల, ఎం పిపి రమణారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధి పనుల ఆయా గ్రామాల మస్టర్‌లను సర్వే చేసిన సిబ్బంది, ప్రజా వేధికలు వివరించారు. జాతీయ ఉపాధి హామీ పనుల్లో 2023 -24 సంబంధించిన మండలంలోని పుర్వాయి గ్రామ పంఛాయతీలోని అవినీతి జరిగిందని, బినామీతో ఉపాధి పనులు చేశారనీ పిడి విజయ్ ప్రసాద్‌కు వినతీపత్రం అందజేశారు. పంఛాయతీరాజ్ డిపార్ట్‌మెంట్, సర్వ శిక్ష అభియాన్ క్రింద మొత్తం రూ. డెబ్బై రెండు లక్షల ఇరవై తొమ్మిదివేల పద్దెనిమిది వందల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందనీ, ఇందులో ప్రజా వేధిక నందు ఉపాధి క్రింద రూ. 15 లక్షల 819 రూపా యలు, పంఛాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ ఖర్చు కనబరచగా రూ. 14361 రూపాయలు రికవరీకి దేశించడం అయిందని ఏపిఓ మంజుల తెలిపారు.

# బొలెరో వాహనం - సిమెంట్ ట్రక్ ఢీ - ఒకరు మృతి



మృతి చెందిన కొత్తపల్లి శంకరప్ప



ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై ధరణిబాబు

తనకల్లు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారేవాండ్లపల్లి క్రాస్ వద్ద బొలెరో వాహ నం, సిమెంట్ ట్రక్ ఢీ కొనడంతో ఒకరు మృతి చెందగాడం జరిగి ంది. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల మేరకు మొలకలచెరు వులో ని టమోటా మండికి బొలెరో వాహనంలో కూలి చేసుకొని తిరిగి వారి స్వగ్రామం నల్లమాడ మండ లం, దొన్నికోటకు వెళుతు ండగా నారేవాండ్లపల్లి దగ్గర ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి సిమెంట్ ట్రక్‌ను ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్సై ధరణిబాబు తెలిపారు. ఈ ప్రమాదంలో బొలెరో వాహనంలో ఉన్న 31 మం దిలో ఒకరు కొత్తపల్లి శంకరప్ప మృతి చెందగా, ఒకరు సురక్షి తం గా ఉన్నారు, మిగిలిన కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. మరో 9 మందిని మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి, కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి, కదిరిలోని అమీర్ నర్సింగ్ హోమ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు. ప్రమాదంలో మృతి చెం దిన వ్యక్తిని పోస్టుమార్టమ్ నిమి త్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధరణీబాబు తెలిపారు.

# బీటెక్ అమ్మాయి కనబడుటలేదు



:కనబడకుండా పోయిన నందినీరెడ్డి ఫైల్‌ఫోటో

నల్లచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బండ్రేపల్లి గ్రామానికి చెందిన ఓబుల్‌రెడ్డి కుమార్తె జి. నందినిరెడ్డి (19) కడప జిల్లాలోని కెఎంఎల్‌డబ్ల్యు కాలేజిలో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతోంది. 28.08.2024వ తేదిన ఉదయం 8 గంటలకు తన సొంత గ్రామానికి వస్తున్నాననీ తన తండ్రికి ఫోన్ చేసి కాలేజి నుండి బయల్దేరిందని, ఇంతవరకు రాలేదని తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేశారు. తన కూతురి ఆచూకీ కోసం ఎంత వెతికినా కనబడలేదని నల్లచెరువు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కెయం లింగన్నకు ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగింది. కనపడకుండా పోయిన అమ్మాయి ఆచూకి తెలిసిన వారు కదిరి సిఐ 9490922418, నల్లచెరువు ఎస్సై 9440796853 నెంబర్‌లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని ఎస్సై తెలిపారు.

# హమాలీ మండల కమిటీ ఎంపిక



హమాలీ యూనియన్ నూతన కమిటీ

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : హమాలీ నూతన మండల కమిటీని సిఐటియు మండల కన్వీనర్ కుళ్లాయప్ప, కో కన్వీనర్ పోరాటాల శ్రీరాములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపికచేశారు. మంగళవారం మండల కేంద్రంలో హమాలీలతో సమావేశం నిర్వహించి హమీలు ఎదుర్కొటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం హమాలీల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా శివశంకర్, కార్యదర్శిగా శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా గంగాద్రి, కోశాధి కారిగా శ్రీనాథ్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా రమణప్ప, బాలచిన్న ప్ప, ఆదినారాయణ, శ్రీనివాసులును ఎన్నుకున్నారు. ఈ సందర్భ ంగా నూతన అధ్ యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ హమాలీల హక్కుల సాధనే లక్ష్యంగా నూతన కమిటీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. హమాలీలకు ప్రభుత్వం అన్ని వసతులు కలి ్పంచేలా, అందరికీ ఇంటి పట్టాలు వచ్చేలా నూతన కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేస్తుందన్నారు.

# సీజనల్ వ్యాధులపై విధ్యార్థులకు అవగాహన కార్యక్రమం



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న సిహెచ్ఓ రామచంద్రారెడ్డి

నల్లచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విధ్యా ర్థినీ విద్యార్థులకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మంగళవా రం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వ్యాధులపై తీసుకోవా ల్సిన జాగ్రత్తల గురించి విధ్యార్థినీ విద్యార్థులకు వైద్య సిబ్బంది తెలియజేశారు. విద్యార్థులతో పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా సీజనల్ వ్యాధులు దోమల వల్ల వ్యాపిస్తాయనీ, ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. డయేరియా వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిహెచ్ఓ రామచంద్రారెడ్డి విధ్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్‌వైజర్ మహబూబ్ బాషా, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుండెపోటుతో మృతి



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న సిహెచ్ఓ రామచంద్రారెడ్డి

నల్లచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దేవరింటిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జీండ్లకుంట వెంకటరమణ(60) గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, మండల కనీ ్వనర్ రాజశేఖర్, మాజీ ఎంపిపి మాబుసాహెబ్, ఎద్దుల అంజినప్ప,మాజీజెడ్పిటిసి నాగభూషణనాయుడు, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, నాగరాజు, తెలుగు యువత అధ్యక్షులు గుత్తా ప్రసాద్, ఆంజినేయులు దాస్, మహమ్మద్ షాకీర్, పఠాన్ బాబ్‌జాన్, షేక్‌బావా ఫక్రుద్దీన్, పి.బావలు వెంకటరమణ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మృతుడు కుటుంబానికి భరోసా కల్పించడం జరిగింది.

## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధ్యం - ప్రధాన శాస్త్రవేత్తలు



కంది పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపడితే పంటల్లో అధిక దిగుబడులు సాధించవచ్చునని శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ భాస్కర్‌రెడ్డి, పుట్టపర్తి ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రామసుబ్బయ్య, సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణలు రైతులకు సూచించారు. మండల పరిధిలోని మామిళ్లకుంట్లపల్లిలో సాగు చేసిన వేరుశనగ, కంది, మొక్కజొన్న పంటలను మంగళవారం పరిశీలించారు. అనంతరం రైతులతో వారు మాట్లాడు తూ.. .వేరుశనగ పంట ప్రస్తుతం కాయ అభివృద్ధి దశలో ఉందన్నారు. వేరు వనగకు మచ్చ తెగులు ఆశించిందని నివారణకు ఎక్సకొనజోల్ 2 మిల్లీలు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కంది పంటకు సోకిన తెగుళ్ల నివారణకు ప్రొఫినోపాస్ 2మిల్లీలు లేదా ఓమైట్ ఒక మిల్లీ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అదే విధంగా మొక్కజొన్న పంట కంకి ఏర డే దశలో ఉందన్నారు. మొక్కజొన్నలో మరింత దిగుబడి సాధించేం దుకు 60 రోజులకు సరిపడా 50 కిలోల యూరియా, 25 కేజీల పొటాష్ ఏరు వులను వాడాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధి.కారి ఇలియాజ్ అహ్మద్‌తో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ్ మా శిశువులకు సంజీవని - జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్



మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : పోషణ్ మా కార్యక్ర మం శిశువులకు సంజీవని లాంటిదని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ అన్నారు. మంగళ వారం స్థానిక పిహెచ్‌సిలో ఆశా కార్యక ర్తలతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...పోషణ్ మా కార్యక్రమం తల్లులందరికి గొప్ప వరం లాంటిదన్నారు. ఆరు అంశాలు రక్తహీనత, పర్యవేక్షక పెరుగుదల, పరిపూ రక పోషణ, పోష ణ మరియు విద్య, పారదర్శక ప్రభావశీల సేవల్లో సాంకే తిక ప్రాముఖ్యం, అన్ని అంశాల్లో పోషణ్ మా సమి మ్మళతం చేయబడి ఉదన్నారు. ఈ పథకం యొక్క విధానాలపై తల్లులకు అవగాహన కలిగించి లక్ష్య సాధనలో ఆరోగ్య సిబ్బంది కార్యోన్ముఖులు కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార అధికారి బాబా ఫక్రుద్దీన్, వైద్యాధికారులు డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ కమల్‌రోహిత్; కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుమారస్వామిరెడ్డి, ఆరోగ్య సిబ్బంది సుభాషిని, విజయకుమారి, దిల్షాద్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యల్లనూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ లక్ష్మినారాయణ అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్యఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ఎలా వస్తుంది. ఎలా రాదు, ఒకవేళ హెచ్ఐవి పాజిటీవ్ అయితే ఏఆర్‌టి మందులు తీసుకుని వైరస్ నుండి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి వుండాలన్నారు. యువత చెడు సావాసాలకు దూరంగా వుండి మంచి మార్గంలో నడిచే విధంగా వుండాలని అవగాహన కల్పించారు. హెచ్ఐవి సోకిన వారి పట్ల ప్రేమతో కలిసి మెలిసి వుండాలని వారిని వివక్షతకు గురిచేయరాదన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు-2017, 1097 టోల్ ఫ్రీ నెంబర్ గురించి తెలియచేశారు. అలాగే టిబి గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరసరుకుల ధరలు తగ్గించాలని సిపిఐ వినతి



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

యాడికి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వం నిత్యావసరసరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ నాయకులు మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ ఆనంద్‌బాబుకు అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ వంటగ్యాస్, వేరుశనగనూనె, పెట్రోల్, కూరగాయలు, బియ్యం, బేడలు, తదితర నిత్యావసరసరుకుల ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాముడు, ఓబిరెడ్డి, శ్రీరాములు, రామచంద్రారెడ్డి, చిన్న కుళ్లాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సివిఆర్‌టిలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని సివి రామన్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలను అదరహో అనిపించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కార్యక్ర మాన్ని కళాశాల చైర్మన్ బివి భాస్కర్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఉర్రూతలూగించారు. కళాశాల చైర్మన్ మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన లక్ష్యాలను నిర్దేశించికుని సన్మార్గంలో వాటిని సాకారం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందూధర్‌రెడ్డి మాట్లాడుతూ లక్ష్య సాధనలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొన్న వారే అత్యున్నత స్థానాలను చేరుకోగలరని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విభాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామికి ఆకుపూజలు



ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

యల్లనూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆంజనే యస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరిరోజు పురస్కరించుకుని ఉదయం అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# అర్బన్‌బ్యాంకు చైర్మన్‌ను సన్మానించిన గుత్తి టౌన్‌బ్యాంకు చైర్మన్



ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ఏపిఎన్ ఇంటర్‌నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకున్న అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్‌ను గుత్తి టౌన్ బ్యాంకు చైర్మన్ అబ్దుల్ జిలాన్, బ్యాంకు పాలకవర్గం స భ్యులు ఘనంగా సన్మాని ంచారు. అనంతపురం నగరంలోని శ్రీకృష్ణదేవరాయ భవనంలో మంగళ వారం వారు అర్బన్‌బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్‌ను కలిసి గౌరవడా క్టరేట్ అందుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. బ్యాంకు ఖాతాదా రులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించిందని ఈ సందర్భంగా వారు అర్బన్‌బ్యాంకు చైర్మన్‌ను కొనియాడారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళాలో 17 ఎంపిక-నియామకపు ఉత్తర్వులు అందజేత



జాబ్‌మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం నిర్వహించి జాబ్‌మేళా కార్యక్రమంలో 117 మంది అభ్యర్థులు హాజరుకాగా, అందులో 17ని ఉద్యోగాల నియామకాల కోసం ఎంపిక చేసినట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ షేక్ బాదుషా ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళా కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సీడప్, డిఆర్‌డిఏ సంయుక్తంగా నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమంలో జరీకాట్,కోజెంట్ ఇ-సర్వీస్ కంపనీ,నవభారత్ ఫర్టిలైజర్స్.ఎల్ఎల్‌పి, ఈనాడు, ఫ్లిప్‌కార్ట్ కంపనీ ప్రతినిధులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అనంద్‌రాజ్‌కుమార్, షేక్‌బాదుషాలు అభినందనలు తెలిపారు.

## వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి.... బిఎం.నాదల్

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:

రెండు రాష్ట్రల్లో జరిగిన వరదల నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి, రాయదుర్గం సామాజిక కార్యకర్త బిఎం.నాదల్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేఖర్లతో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి మరియు పాలక ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ప్రధాని నరేంద్రమోడీ పై ఒత్తిడి చేసి అధిక నిధులు కేటాయించి తెలుగు ప్రజలను ఆదుకోవాలని కోరారు. రైతులు చిన్న వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు వదరల ఆస్తి నష్టాలే కాకుండా అనేక రకాలుగా నష్టపోవడం జరిగిందన్నారు. వీరిని ధనవంతులు, తెలుగు ప్రజలు ఇతర దేశాల్లో ఉండే తెలుగు ప్రముఖులు అందరూ సహాయ సహకారాలు ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఆదుకోవాలని అన్ని వర్గాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.




విలేఖర్లతో మాట్లాడుతున్న సామాజిక కార్యకర్త బిఎం.నాదల్

# పంటల సమీక్ష కార్యంలో స్పష్టమైన సమాచారం పొందుపరచాలి
## - తహసీల్దార్‌లతో వీసి సభలో జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా



తహసీల్దార్‌ల వీడియోకాన్ఫరెన్స్ సభలో మాట్లాడుతున్న డి.సి.ప్రశాంత్‌కుమార్ మిశ్రా

బళ్లారి, సెప్టెంబర్03, ప్రభాతవార్త; జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల సమీక్ష కార్యం జరుగుతున్నది, ఈ నేపథ్యంలో రైతుల పంటల సమాచారాన్ని స్పష్టంగా పొందుపరచాలని, దీనిపై ఆయా తాలూకాల తహసీల్దార్‌లు శ్రద్ధ వహించాలని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా సూచించారు. పంటల సమీక్ష అంశంపై మంగళ వారంనాడు జిల్లాలోని ఆయా తాలూకాల తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ సభలో మాట్లాడారు. పంటల సమీక్ష ప్రక్రియను మొబైల్ యాప్ ఉపయోగించి చేయడం జరుగుతుంది. గ్రామనక్ష ప్రకారం ఆయా తాలూకాల సరిహద్దు రేఖ దాటకుండా జీపీఎస్ ఆధారంగా ఛాయా చిత్రాలతో పంటల వివరాలను దాఖలు చేయాలని చెప్పారు. ఆయా తాలూకాల్లో అన్ని పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపిన ఆయన, తాలూకా స్థాయి సమితి ద్వారా పంటల సమీక్ష కార్యాన్ని జరిపేందుకు ఆయా గ్రామాలవారీగా ప్రయివేట్ సూపర్‌వైజర్‌లను నియమించాలని, వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని తహసీల్దార్‌లకు సూచించారు. ప్రస్తుత సంవత్సరంలో అతి హెచ్చు రైతులు పంటలబీమాకు నమోదు చేసుకున్నారు. అన్ని విధాల పంటలు, మిశ్రమ పంటల సమాచారాన్ని జాబితాలో నమోదు చేయాలని, ఇందుకు రైతుల సహకారం పొందాలని చెప్పారు. పంటల సమీక్ష కార్యం ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతుంది. గ్రామాలవారీగా జాబితా సిద్ధం చేసుకునే లక్ష్యంతో కార్యాన్ని పూర్తి చేయాలని వెల్లడించారు. ఆయా తహసీల్దార్‌లు వారానికి ఒకసారి రిపోర్టు అందజేయాలని సభకు జిల్లాధికారి తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సోమసుందర్ మాట్లాడుతూ జిల్లాలో పంటల సమీక్షకు 3.50 లక్షల హెక్టార్లలో పంటల సమీక్ష చేపట్టేందుకు లక్ష్యం పెట్టుకున్నట్లు, బళ్లారి తాలూకాలో 1,21,488, కంప్లీ తాలూకాలో 42,507, కురుగోడులో 54,093, సండూరులో 50,134, సిరుగుప్ప తాలూకాలో 1,33,054 హెక్టార్లలో పంట సమీక్ష చేపట్టనున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 86,177 ఎకరాల్లో పంట సమీక్ష పూర్తి అయ్యిందని, ఇంకా సమీక్ష ప్రగతిలో ఉన్నట్లు సభకు తెలిపారు. పంటల సమీక్ష ద్వారా సేకరించిన సమాచారాన్ని పంటల నష్టపరిహారం, కనీస మద్దతు ధర యోజన, పహాణీలో పంటల నమోదు, పంటల బీమా యోజన, పంటలపై రుణాలు తదితర సౌలభ్యాలు కల్పించేందుకు ఉపయోగ పడుతుందని చెప్పారు. రైతులు తమ పంటల సమాచారం నమోదు చేయాలని, ఒకవేళ రైతులకు వీలుగాకపోతే తాము నియమించిన పీఆర్‌లను సంప్రదించి పంటల సమాచారాన్ని పీఆర్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని చెప్పారు. సందర్భంలో ఏడీసీ మహ్మద్‌జుబేరా, జిల్లా ఏఎస్పీ నవీన్‌కుమార్, జిల్లాస్థాయి వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# బళ్లారి జైలులో దర్శన్‌కు వెన్ను నొప్పి.... వైద్యులచే పరీక్షలు



సినీ నటుడు దర్శన్ (ఫైల్)

బళ్లారి, సెప్టెంబర్03, ప్రభాతవార్త; చిత్రదుర్గ యువకుడు రేణుకాస్వామి హత్య కేసులో బళ్లారి జైలుకు చేరిన సినీ నటుడు దర్శన్ వెన్ను నొప్పితో బాధ పడుతున్నట్లు, ఈ నేపథ్యంలో జిల్లా కేంద్ర కారాగృహానికి వైద్యుల బృందం చేరుకొని దర్శన్‌కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బళ్లారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(బీఎంఎస్) వైద్యుల బృందం దర్శన్ వద్దకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది. వైద్యుల నివేదిక మేరకు అధికారులు దర్శన్‌కు సర్జికల్ చైర్ ఇచ్చేందుకు అనుమతి నిచ్చినట్లు తెలిసింది. దర్శన్‌ను బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలు నుంచి బళ్లారి జైలుకు తరలించిన నేపథ్యంలో జైలుకు శనివారంనాడు రాష్ట్ర జైళ్లశాఖ నార్త్ జోన్ డీఐజీ టి.పి.శేష సందర్శించి పరిశీలన జరిపారు. ఈ సందర్భంలో దర్శన్ తనకు వెన్ను నొప్పి సమస్య ఉన్నదని, జైలులో ఇండియన్ టాయిలెట్ ఉన్నందున తనకు అసౌకర్యంగా ఉన్నదని, సర్జికల్ చైర్ ఇవ్వాల్సిందిగా డీఐజీ వద్ద విజ్ఞప్తి చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు బళ్లారి బిమ్స్ ఆస్పత్రి వైద్యుల బృందం దర్శన్ వద్దకు చేరుకుని, ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నట్లు మెడికల్ రికార్డ్స్ పరిశీలించి ఆయనకు వెస్టర్న్ కమోర్డ్ సమకూర్చే విషయమై పరిశీలిస్తామన్నారు. అనంతరం అవసరమైన సౌలభ్యాలు కూడా కల్పిస్తామని, అవసరమైతే ఆస్పత్రిలో చికిత్స కల్పిస్తామని, సామాన్య ఖైదీలకు ఇచ్చే చికిత్స మాదిరిగానే దర్శన్‌కు చికిత్స చేయించడం జరుగుతుందని డీఐజీ చెప్పారు. ఇటీవలే దర్శన్ సతీమణి విజయలక్ష్మి బళ్లారి జైలుకు చేరుకుని అనుమతితో తన భర్త దర్శన్‌ను కలిసి తదుపరి న్యాయ పోరాటానికి సంబంధించి మాట్లాడినట్లు, ఇదే సందర్భంలో కొన్ని పుస్తకాలను చదువుకునేందుకు ఆమె ఇచ్చారని, జైలులో ఎక్కువ సమయాన్ని పుస్తకాలు చదివేందుకు దర్శన్ కేటాయించినట్లు జైలు అధికారులు తెలిపారు.

# శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం వద్ద వినాయక విగ్రహాల విక్రయానికి అవకాశమివ్వండి



శ్రీ కనకదుర్గమ్మ గుడి వద్ద వినాయక విగ్రహాలను విక్రయించేందుకు అవకాశమివ్వాలంటూ విజ్ఞప్తి చేస్తున్న కుమ్మరులు

బళ్లారి, సెప్టెంబర్03, ప్రభాతవార్త; నగరంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం సమీపంలో వినాయక చవితి పండగను పురస్కరించుకుని శ్రీ గణేశుడి విగ్రహాల విక్రయానికి అవకాశమివ్వాలని బళ్లారి జిల్లా శాలివాహన కుమ్మరుల సంఘం డిమాండ్ చేసింది. జిల్లాధికారికి ఈ మేరకు వినతి పత్రం అందజేసిన సంఘం కార్యదర్శి కె.వి.సత్యనారాయణ తదితరులు ప్రతి సంవత్సరం తమ సమాజం వృత్తిగా చేసుకుని జీవనం గడుపుతున్నారని, చేతులతో తీర్చిదిద్దిన వినాయకుడి విగ్రహాలను వినాయక చవితి పండగ సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం ప్రాంతంలో 50 సంవత్సరాలుగా విక్రయిస్తున్నట్లు చెప్పారు. అయితే జిల్లా యంత్రాంగం రెండు సంవత్సరాలుగా దుర్గమ్మ గుడి వద్ద కాకుండా మున్సిపల్ జూనియర్ కాలేజీ మైదానంలో వినాయక విగ్రహాలను విక్రయించుకోవాలని సూచించినట్లు, అయితే తమకు అక్కడ వ్యాపారంకాదని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు తమ నగరం నుంచి వచ్చే వారికి దుర్గమ్మ గుడి వద్ద అనుకూలం ఉంటుందని, అక్కడే తమకు అవకాశమివ్వాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించి జిల్లాధికారి తమకు వినాయక విగ్రహాలను అమ్ముకునేందుకు అవకాశమివ్వాలని కోరారు.

